సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 01 అక్టోబర్ 2024 : పేజీలు 8

# భూ సమస్యలు పరిష్కరించండి

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి మండిపల్లి




రాయచోటి, మేజర్ న్యూస్: రెవిన్యూ లో ఉన్న భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తహసి ల్దార్ పుల్లారెడ్డి కి సూచించారు. సోమవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పుల్లారెడ్డి మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి అర్బన్ పరిధిలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు లేకుండా మాయం చేశారని ఆయన తెలిపారు. ప్రస్తుతం అలాంటి పొరపాట్లు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు సూచించారు. రెవెన్యూ అధికారులు కానీ సిబ్బంది కానీ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా రేషన్ డీలర్ షిప్ లపై మంత్రి ఆరా తీశారు. అంతేకాకుండా సిబ్బంది బదిలీలపై కూడా ఆరా తీశారు.




# వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టపరుస్తాం

## వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్



కడప, ఐటిఐ, మేజర్‌న్యూస్ : వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్ఠం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ జిజిహెచ్ ప్రాంగణంలోని ప్రభుత్వ దంత వైద్యకళాశాలలో రూ.14 లక్షలతో అభివృద్ధి చేసిన మినీ ఆడిటోరియం, ఎమర్జెన్సీ డెంటల్ క్లినిక్, సెంట్రల్ ల్యాబ్ లో రూ. 2.లక్షలతో ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను అలాగే.. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ బ్లాకులో రూ.6 కోట్లకు పైగా వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేసిన "క్యాథ్ లాబ్ సెంటర్"ను. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవీ రెడ్డి, జేసీ అదితి సింగ్‌లతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం దంత వైద్యకళాశాల మినీ ఆడిటోరియంలో మంత్రి మాట్లాడుతూ. ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి... వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే డా. ఎన్టిఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా.. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం పూర్తి ఉచితంగా అందిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేస్తున్నాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య 5లో




# డిటోనేటర్లు పేల్చడంతో వీఆర్ఏ మృతి

## తీవ్రంగా గాయపడిన ఆయన భార్యను కడప రిమ్స్‌కు తరలింపు



వేముల మేజర్ న్యూస్: వైఎస్ఆర్ జిల్లా వేముల మండలంలోని స్థానిక వేముల కొత్తపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి 10.45 గంటలకు డిటోనేటర్లతో వీఆర్ఏ నరసింహులుపై దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. వేముల కొత్తపల్లి లోగ్రామ వీఆర్ఏగా పనిచేస్తున్న ఎలంకూరి నరసింహులు(45) కుటుంబంపై ఆదివారం రాత్రి 10:45కు డిటోనేటర్‌తో దాడి జరిగింది. నరసింహులు తన నివాసంలో భార్య సుబ్బలక్ష్మమ్మ ఇద్దరు కుమారులతో నిద్రిస్తుండగా ఆయన మంచం కింద గుర్తు తెలియని వ్యక్తులు డిటోనేటర్‌ను పెట్టి పేల్చడంతో నరసింహులు, ఆయన భార్య సుబ్బలక్ష్మమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని నరసింహులును చికిత్స కోసం వేంపల్లికి తరలించగా మార్గ మధ్యంలో నందిపల్లి సమీపంలో మృతి చెందారు. ఆయన భార్య సుబ్బలక్ష్మమ్మను కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ మురళి నాయక్,సీఐ నాగరాజు,ఎస్సై ప్రవీణ్ కుమార్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సంఘటన స్థలంలోని పలు వస్తువులను స్వాధీనం చేసుకొని అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. అయితే ఈ హత్యకు వీఆర్ఏ నరసింహులు భార్య సుబ్బలక్ష్మమ్మ వివాహేతర సంబంధమే ప్రధాన కారణమని తెలుస్తోంది. పోలీసులు పలు విధాలుగా విచారణ చేస్తున్నారు. బాబు, రమేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కుమార్తె పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అక్రమ కట్టడాలను జెసిబితో తొలగింపు





రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట పట్టణ పరిధిలోని పోలిలో అక్రమంగా ఆక్రమించిన స్థలాన్ని రెవెన్యూ సిబ్బంది స్వాధీన పరుచు కున్నారు. సోమవారం ఆక్రమించిన స్థలంలో నిర్మించిన కట్టడాలను రెవెన్యూ సిబ్బంది జె.సి.బి ద్వారా పూర్తిస్థాయిలో నేలమట్టం చేశారు. కబ్జా చేసిన విషయం రాజంపేట సబ్ కలెక్టర్ దృష్టికి వెళ్లిన వెంటనే తొలగించే విధంగా చర్యలు చేపట్టిన వెంటనే మాజీ రోడ్ డెవలప్మెంట్ స్టేట్ డైరెక్టర్ జి. గుల్జార్ భాష స్పందిస్తూ హెలీ గ్రామంలో సబ్ కలెక్టర్ ఆదేశాలతో అక్రమ కట్టడాలను తొలగించడం పై ఆయన మాట్లాడుతూ ఇదే తరహాలో రాజంపేట పట్టణం బోయినపల్లి మదన గోపాలపురం సుదూరుపల్లి జగనన్న కాలనీలో అదేవిధంగా పోలికాలనీలో కూర్చువారిపల్లి జగనన్న కాలనీలో మండలంలోని ఇటు వంటి ప్రాంతంలో చట్టపరమైన చర్యలు చేపట్టి ఇంటి స్థలాలు గాని భూములు గాని కబ్జాలు గురైన ప్రాంతాలలో పేద ప్రజలకు అడ్డుపడిన భూ కబ్జాదారులపై రివన్యు అధికారులు చట్టపరమైన చర్యలు ఇదే తరహాలో చేపట్టి అర్హులైన పేద ప్రజలకు రెవెన్యూ అధికారులు బాసటగా నిలవాలని మాజీ రోడ్ డెవలప్మెంట్ స్టేట్ డైరెక్టర్ జి. గుల్జార్ భాష సబ్ కలెక్టర్ కు మీడియా పరంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అయ్యవారిపల్లి అంగన్ వాడి సెంటర్ నందు "పోషణమా" కార్యక్రమం



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు ప్రాజెక్ట్ మైలవరం మండలం అయ్యవారిపల్లి సెంటర్ నందు "పోషనమా " కార్యక్రమం సిడిపిఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించామని సూపర్వైజర్ గౌసియా బి పత్రికా ముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైలవరం ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ హేమలత అంగన్వాడి వర్కర్ గురుదేవి ని పోషక విలువలు, గర్భవతి, చిన్నపిల్లల ఆహార మెను పట్టిక వివరాల అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో పోషణమా పిల్లలకు పోషక విలువలు తెలియజేసి కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన అంగన్వాడి వర్కర్, హెల్పర్ ను అభినందించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు వెంకటసుబ్బమ్మ, అరుణలు గర్భవతులు బాలింతలకు ఆరోగ్య సూచనలు అందించారు. అనంతరం సూపర్వైజర్ గౌసియ బి పోషణమా కార్యక్రమం వివరాలు, సాక్ష్యం అంగనవాడి యొక్క విశిష్టతలు తెలియజేశారు. కార్యక్రమంలో మైలవరం వీఆర్వో మనోజ్, సచివాలయం మహిళా పోలీస్ మహాలక్ష్మి, అంగన్వాడి వర్కర్ గురుదేవి, హెల్పర్ రాజామణి పాల్గొన్నారు.

## సక్షం అంగన్వాడి కేంద్రంగా గొల్లల గూడూరు అంగన్వాడి కేంద్రం

వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక గొల్లల గూడూరు గ్రామం లోని అంగన్వాడి కేంద్రంను సక్షం అంగన్వాడి కేంద్రంగా స్థానిక సర్పంచ్ గజ్జల లక్ష్మీదేవి సోమవారం ప్రారంభించారు.ఈ సక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 అనేది సమీకృత పోషకాహార మద్దతు కార్యక్రమం అని అన్నారు. పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపం యొక్క సవాళ్లను పరిష్కరించడానికి పోషకాహార కంటెంట్ మరియు డెలివరీలో వ్యూహాత్మక మార్పు మరియు ఆరోగ్యం, ఆరోగ్యం మరియు రోగనిరోధక శక్తిని పెంపొందించే పద్ధతులను అభివృద్ధి చేయడానికి మరియు ప్రోత్సహించడానికి ఒక కన్వర్జెంట్ ఎకో-సిస్టమ్‌ను రూపొందించడం ద్వారా ఇది ప్రయత్నిస్తుంది.ఇప్పుడు కొనసాగుతున్న పోషకాహార కార్యక్రమంలో వివిధ అంతరాలు మరియు లోపాలను పరిష్కరించేందుకు మరియు అమలును మెరుగుపరచడానికి అలాగే పోషకాహారం మరియు పిల్లల అభివృద్ధి ఫలితాల్లో మెరుగుదలని వేగవంతం చేయడానికి, ఇప్పటికే ఉన్న స్కీమ్ భాగాలు పోషన్ 2.0 క్రింద ఇవ్వబడిన ప్రాథమిక నిలువుగా తిరిగి నిర్వహించబడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ హసీనా, సిబ్బంది నాయకులు ప్రజలు లబ్దిదారులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో 67 మందికి ఉచితంగా విత్తనాలు



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలంలోని తిమ్మాపురం గ్రామం రైతు సేవా కేంద్రంలో 67 మంది రైతులకు ఉచితంగా ప్రొద్దుటూరు విత్తనాలను పంపిణీ చేసినట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఒక్కొక్క ప్యాకెట్ లో రెండు కేజీలు విత్తనాలు ఉంటాయన్నారు. తిమ్మాపురం రైతు సేవ కేంద్రం పరిధిలోని గ్రామ నాయకులు శివరామిరెడ్డి, శివ శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి ల చేతులు మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. విత్తనాలను తీసుకున్న రైతులు రబీలో పంట సాగు చేసి పంట దిగుబడులను అంచనా వేయాలని సూచించారు. ప్రత్యక్షంగా తెలుసుకోవడం చాలా మంచిదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది జ్యోతి, అనేక మందిరైతులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఈనెల 3నుంచి13 వరకు శ్రీదేవి నవరాత్ర మహోత్సవములు



బ్రహ్మంగారిమఠం, మెజర్‌న్యూస్: జగద్గురువు శ్రీమద్విరాట్ పోతు లూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం నందు ఈనెల 3 నుంచి గురు వారం 13 ఆదివారం వరకు శ్రీదేవి నవరాత్ర మహోత్సవములు ఘనంగా జరు గుతాయని దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. మూడున గురువారం దేవి సప్తశతి పారాయణం శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం కలశ స్థాపనము, రాత్రికి ప్రధమ అఖండ స్థాపనము ద్వార పూజ కల శోత్సవము నాలుగున శుక్రవారం ఉదయం ప్రభాత సేవ రాత్రికి ద్వితీయ ఖండ స్థాపనము 5 శనివారం ఉదయం ప్రమాద సేవ రాత్రికి తృతీయ అఖండ స్థాపనము 6న ఆదివారం ఉదయం ప్రభా త సేవ రాత్రికి చతుర్ధ అఖండ స్థాపనం 7న సోమవారం ఉదయం ప్రభాత సేవ రాత్రికి పంచమాఖండ స్థాపనం 8న మంగళవారం ఉదయం ప్రభాత సేవ పారా యణం పగలు ద్వార పూజ రాత్రికి షాష్టమా అఖండ స్థాపనం 9న బుధవారం ఉదయం ప్రభాత సేవ రాత్రికి సప్తమ అఖండ స్థాపనం మూలా నక్షత్రం గురు వారం దుర్గాష్టమి ఉదయం ప్రభాత సేవ రాత్రికి అష్టమఅఖండ స్థాపనము 11న శుక్రవారం మహార్నవమి ఉదయం ప్రభాత సేవ రాత్రికి సంపూర్ణ నవమ అఖండ స్థాపనం 12న శనివారం విజయదశమి ఉదయం ప్రభాత సేవ రాత్రికి శమీపూజ ఉత్సవం శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాలు ఊరేగింపుగా బద్వేల్ రోడ్‌లో ఉన్న జమ్మి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తారు. 13న ఆదివారం మహా ప్రసాద వినియోగంతో ఉత్సవాలు ముగిస్తాయని. తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అందరు పాల్గొని శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ వీరబ్రహ్మం గారి కృపకు పాత్రులగు దురని కోరుచున్నాము అన్నారు. వచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాటులు చేశామన్నారు.

## లోప పోషణకు గురికాకుడదు

### శక్షం అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభం



వేంపల్లె మేజర్ న్యూస్: మహిళలు, పిల్లలు, కిసోరి బాలికలు ఎవరూ కూడా లోప పోషణకు గురికాకుడదనే ఉద్దేశంతో ప్రభుత్వం శక్షం అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. సోమవారం శక్షం అంగన్వాడీ కేంద్రాలుగా ఎంపికైన స్థానిక క్రిస్టియన్ కాలనీ, ప్రియాతోట, బిడాలమిట్ట ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాలను ఆమె ప్రారంభించారు. శక్షం కేంద్రాల్లో పోషణ వాటిక, రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, ఆర్వో సిస్టి, ఎల్ఇడి టివి తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జాతీయ పోషణ మాసం ముగింపు సందర్భంగా దేశ వ్యాప్తంగా 11 వేల అంగన్వాడీ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఎంపికైన కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించి, వీటిని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ శక్షం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యం బాగుంటుందని, దీంతో పిల్లలు, తల్లుల లోప పోషణ నివారించవచ్చున్నారు. ఆర్వో సిస్టమ్ తో శుద్ధి చేసిన నీరు, పోషణ వాటిక ద్వారా ఆకుకూరలు, కూరగాయల వల్ల పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. అలాగే టివి ద్వారా పిల్లలకు మానసిక వికాసం కలుగుతుందన్నారు. హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఏర్పాటుతో వర్షపు నీరు వృథా కాకుండా భూగర్భ జలాలను పెంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వర్ణలత, నాగరత్న, హెల్త్ సూపర్వైజర్ వెంకటలక్షుమ్మ, సిహెచ్ఓ వెంకటరత్నం, ఏఎన్ఎం లక్ష్మిదేవి, మహిళా పోలీసు అర్చన, అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, సుజాత, సరస్వతి, ఎంపిటిసి మణిగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నాగన్న, ఆశా కార్యకర్తలు, గర్భిణీ, బాలింత మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్




కడప కార్పొరేషన్, మేజర్ న్యూస్ :కడప నగర కమిషనర్ వై.ఓ. నందన్ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు, శాఖాధిపతులు మరియు సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా, కమిషనర్ గత వారంలో వచ్చిన ప్రజా అర్జీల పరిష్కారానికి సంబంధించి చర్చించారు.అదనంగా, అక్టోబర్,1, సాయంత్రం 5 గంటలకు రాజీవ్ పార్కులో నిర్వహించనున్న ప్లాస్టిక్ వ్యర్థాల స్వీకరణ కార్యక్రమంలో స్వచ్ఛత ఈ సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలని ప్రజలను ఆహ్వానించారు. కార్యక్రమంలో మొత్తం 36 అర్జీలు అందాయి, వాటిలో: ఇంజనీరింగ్ విభాగాలు యొక్క అర్జీలు 11 వచ్చినవి. రెవెన్యూ విభాగం యొక్క అర్జీలు 15 వచ్చినవి. టౌన్ ప్లానింగ్ విభాగం యొక్క అర్జీలు 8 వచ్చినవి. హెల్త్ విభాగం యొక్క అర్జీలు రెండు వచ్చినవి. కమిషనర్ వచ్చిన ప్రతి అర్జీని సకాలంలో పరిశీలించి, న్యాయపూర్వకంగా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ వైభవ్ నందన్ గారు, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం గారు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర గారు, కడప నగరపాలక శాఖధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## సుభాషిణి దంపతులను సన్మానించిన దాసరి సుధాకర్ దంపతులు



కడప సిటి, మేజర్‌న్యూస్: డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పి.ఈ సుభాషిణి ఆర్ డి ఓ ఆఫీస్ జమ్మలమడుగు నందు పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆమె పేరెంట్ డిపార్ట్మెంట్ అయిన కడప చీఫ్ ప్లానింగ్ ఆఫీసు నందు సుభాషిణి దంపతులను రిటైర్డ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ దాసరి సుధాకర్ ఆయన సతీమణి సువర్ణమ్మ లు శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా దాసరి సుధాకర్ మాట్లాడుతూ 62 సంవత్సరాలు వయస్సు పూర్తి చేసుకున్న ఈమె 1989 సెప్టెంబర్ 30 అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గా విధుల్లో చేరి 35 సం ల 8 నెలలు సర్వీసును పూర్తి చేసుకుని అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గా విధులలో ఉపగమకాధికారిగా సోమవారం పదవి విరమణ చేస్తున్నందుకు ఆమెకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ సర్వీస్‌లో ఎటువంటి రిమార్కులు లేకుం డా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నట్లు కొనియాడారు.


**Vikas Institute of Business Management**

Mochampet, near Ramakrishna high school, Kadapa-516001

www.vibmcollegekadapa.com, Email:principalvibm@gmail. Contact:9885243239,9885546203

Icet Code **VIBM**

**SPOT AND MANAGEMENTADMISSION NOTIFICATION FOR THE YEAR 2024-2025**

| Course | sanctioned intake | spot and management vacancy position. |
|---|---|---|
| M.B.A. | 60 | 59 |

Eligible candidates for admissions into 1st year M.B.A. course who have not taken admission in any college can attend spot admissions from date 30/09/2024 to 07/10/2024 in the institute premises with all original certificates with rank in ICET-2024. Candidates who have passed the qualifying Degree Examination eligibility criteria as per APSCHE guidelines. May attend for spot and management admissions.

Eligibility: Any Degree. PRINCIPAL

# సక్షం అంగన్వాడి సెంటర్‌గా కృష్ణంపల్లి అంగన్వాడి కేంద్రం



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం టీ కమ్మపల్లి పంచాయతీలోని క్రిష్ణంపల్లి అంగన్వాడి సెంటర్ సక్షం అంగన్వాడి సెంటర్ గా ఎన్నిక కాబడింది .ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ చంద్రమ్మ గారు మాట్లాడుతూ సక్షం అంగన్వాడి సెంటర్ గా పంచాయతీలో ఉన్న గ్రామాల లో కృష్ణంపల్లి ఎంపిక కావడం సంతోషదాయకమని చెప్పడం జరిగింది . ఈ సక్షం అంగన్వాడి సెంటర్ గా ఎన్నిక కావడం వలన అంగన్వాడి సెంటర్ కు బెంచీలు, ఫ్యాను ,వాటర్ ప్యూరిఫైయర్ తదితర మౌలిక వసతులు అన్ని ప్రభుత్వం వారు కల్పించడం మంచి శుభ పరిణామం అని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సివి రమణమూర్తి విశ్వనాధులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ రామసుబ్బయ్య పాల్గొనడం జరిగింది. అంగన్వాడి సెంటర్‌కు సంబంధించిన మౌలిక వసతులు కల్పన కోసం ప్రభుత్వానికి తెలపడంలో తమ వంతు కృషి చేస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి కౌసల్య గారు మాట్లాడుతూ తల్లి పిల్లల ఆరోగ్యం గురించి చాలా చక్కగా వివరించడం జరిగింది. ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి పరిసరాలన్నింటినీ శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ కమ్మపల్లి ,బలిజపల్లి అంగన్వాడి టీచర్లు మరియు కృష్ణంపల్లి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా దిగ్విజయం (వాస్తుకావ్యం) గ్రంధావిష్కరణ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి రచయితలు సంఘం కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధరాచారి ఆధ్వర్యంలో దిగ్విజయం గ్రంధావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షులు పీ.వీ.ప్రసాద్, సమీక్షకులు మునిగోపాలకృష్ణ ఆత్మీయ అతిథిగా దిగ్విజయం (వాస్తుకావ్యం) గ్రంథావిష్కరణ కామకోటి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా రచయిత కుంటముక్కల సుబ్రహ్మణ్యం నాయుడును అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రామ్మోహన్ నాయుడు, వంశీధర్, బి.శ్రీనివాసులు, జగన్మోహన్, మోహన్ రెడ్డి, చలపతి, ప్రసాద్ శర్మ, నాగభూషణ రావు,రచయిత శిష్యగణం, దివాకరను మదనపల్లి రచయితల సంఘం సన్మానించింది. ఉపాధ్యాయుడు కావ్యం ముద్రణకు విడుదల,కావడానికి కృషి చేసిన మంజు ప్రీతంకు ధన్యవాదాలు తెలిపారు. దిగ్విజయం గ్రంధావిష్కరణ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పాల్గొన్నారు.

## వందశాతం పెన్షన్లు పంపిణీకి సహకరించండి

### ఎంపీడీవో సురేంద్రనాథ్

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లోని 12 సచివాలయాల పరిధిలోని 21 పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఇంటింటికి తిరిగి వందశాతం పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి అధికారులు సహకరించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు. సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పై ఆయన అధికారులతో సమీక్షించి సోమవారమే బ్యాంకుల నుండి డబ్బులు డ్రా చేసి మంగళవారం ఉదయం నుండే పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ సమీక్షలో ఏవో ఆనంద్ కుమార్, ఇ దిలీప్ కుమార్ నాయక్, మండలంలోని కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులు వెంటనే ప్రారంభించాలి

**- సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధిపై సిపిఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి మాట్లాడుతూ గతంలో యూపీఏ ప్రభుత్వంలో కడప నుండి రాయచోటి,మదనపల్లి మీదుగా బెంగళూరు రైల్వే లైను నిర్మాణానికి అనుమతులు జారీ చేసిన,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వాటా చెల్లించినప్పటికీ నేటి కూడా అది అమలకు నోచుకోలేదన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఈ రైల్వే లైన్ అలైన్మెంట్ పూర్తిగా మార్చారని, టిడిపి కూటమి ప్రభుత్వం అయిన ఈ రైల్వే లైన్ యదావిధంగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చడానికి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం చేస్తే, పది సంవత్సరాల పైన గడుస్తున్న కేవలం మరవ పనులు పూర్తి చేయలేని దుస్థితిలో పాలక ప్రభుత్వాలు ఉన్నాయని ఆరోపించారు. మదనపల్లి నుండి చెంబకూరు, మదనపల్లి నుండి నిమ్మనపల్లి రోడ్డు అంశాన్ని ప్రధాన ఎజెండాగా పెట్టుకుని ఎన్నికలకు పోతున్నారని, గెలిచిన తర్వాత ఒక్క ఎమ్మెల్యే కూడా ఈ రోడ్డు విస్తరణ చేయడంలో చొరవ తీసుకోలేదన్నారు .ఇప్పటికైనా మదనపల్లి శాసనసభ్యులు చొరవ తీసుకుని మదనపల్లి నుండి చెంబకురు,నిమ్మనపల్లి రోడ్లను విస్తరణ చేయాలని,కడప నుండి రాయచోటి మదనపల్లి మీదుగా బెంగళూరు రైల్వే లైన్ నిర్మాణం పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు తిరుమల, సూరి, రెడ్డి, శోభ చంద్ర పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత నీరు అందించాలి



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ కడప జిల్లా రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత నీరు అందించాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు పోతుగుంట. రమేష్ నాయుడు మండల కేంద్రమైన ఒంటిమిట్ట బిజెపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో అన్నాడు. ఒంటిమిట్ట చెరువుకు శాశ్విత నీరు అందించే క్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజు. శివరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుంచి ఒత్తిడి తెచ్చేందుకు పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు పోతుకుంట. రమేష్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యకర్తలు ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన సమావేశంలో మాట్లాడుతూ బహు విస్తీర్ణం కలిగిన ఒంటిమిట్ట చెరువుకు ప్రభుత్వం శాశ్వత నీరు అందించాలని కోరడం జరిగింది. 2014 సంవత్సరంలో సోమశిల వెనుక జలాల నీటిని ఒంటిమిట్ట చెరువులో నింపేందుకు మంచి ప్రయత్నంగా ప్రభుత్వం పైపింగ్ సిస్టం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. గత ప్రభుత్వంలో నాయకుల అధికారుల నిర్లక్ష్యం కారణంగా పైపులకు తుప్పుబట్టి ఎక్కడపడితే అక్కడ పగిలిపోవడం జరగడంతో ఒంటిమిట్ట చెరువులో సోమశిల జలాలను నింప లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి యుద్ధ ప్రాతిపదికన పైపింగ్ మరమ్మత్తులు చేయించి చెరువులో నీటిని నింపి కోదండరామస్వామి దర్శనార్థం వస్తున్న భక్తులకు ఒంటిమిట్టలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి పాడి పోషణ వ్యవసాయ రంగంలో రైతన్నలు అభివృద్ధి సాధించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆ దిశగా ప్రభుత్వాధికారులు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాటూరి. గంగిరెడ్డి, సుబ్బారెడ్డి ,భాను ప్రకాష్ రాజు తదితరులు ఉన్నారు.

# బెల్ట్ గ్రేడింగ్ పోటీల్లో సత్తాచాటిన యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు

**- ప్రశంసా పత్రాలు అందజేసిన వన్ టౌన్ సిఐ చాంద్ బాషా**



మదనపల్లె, మేజర్ న్యూస్ : బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలలో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. మదనపల్లె యూత్ కరాటే క్లబ్ కార్యాలయంలో కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పోటీలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ టౌన్ సిఐ చాంద్ బాషా పాల్గొన్నారు. విద్యార్థులకు మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆత్మరక్షణ విద్యలో శిక్షణ ఇవ్వడానికి అభినందించారు. వన్ టౌన్ సిఐ చాంద్ బాషా చేతుల మీదుగా బెల్ట్, సర్టిఫికేట్లు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆత్మరక్షణ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. సిఐ చాంద్ బాషా ఆసక్తిగా తిలకించారు. ఇలాంటి వాటి ద్వారా మహిళలు, విద్యార్థులలో అత్మవిశ్వాసం పెరుగుతుందని సిఐ చాంద్ బాషా కితాబునిచ్చారు. ప్రతి విద్యార్థిని ఆత్మరక్షణ విద్య అభ్యసించాలని సూచించారు. బ్రౌన్ బెల్ట్ నలుగురు విద్యార్థులు,పర్పుల్ బెల్ట్ 8 మంది విద్యార్థులు, గ్రీన్ బెల్ట్ నలుగురు విద్యార్థులు, ఆరెంజ్ బెల్ట్ నలుగురు విద్యార్థులు,ఎల్లో బెల్ట్ నలుగురు విద్యార్థులు, జూనియర్ ఎల్లో బెల్ట్ 12 మంది విద్యార్థులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. కరాటే విద్యార్థు లకు అందరికీ బెల్టు, ప్రశంసా పత్రాలను వన్ టౌన్ సిఐ చాంద్ బాషా చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ శివ,కరాటే బ్లాక్ బెట్స్ టీ.మహేశ్వర్,ఎస్.మొహమ్మద్ ఐమాన్, ఎస్.మోహిబుల్ రెహ్మాన్,ఎస్.కాలేషా మస్తాన్, ఎస్.మహమ్మద్ ఉమర్, కె.లాస్య, టి.తేజిత్, కరాటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంక్రీట్ కట్టడాలు హానిలేని పరీక్ష వాటి పరికరాలుపై అవగాహన సదస్సు




రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమా చార్య యూని వర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సోమవారం కాంక్రీట్ కట్టడాల పైన హాని లేని పరీక్షలు, వాటి పరికరాలు అనే అంశంమీద అవగా హన సదస్సును నిపుణులు ఎ.సి. సాహు, మేనేజర్, ఏషియన్ కాంటెక్ లిమిటెడ్, న్యూ డిల్లీ వారు నిర్వహించారు. కాంక్రీట్ లోని ఖాళీ ప్రదేశాలు, కాంక్రీట్ ఉపరితల పగుళ్లు, కాంక్రీట్ దృడత్వం గురించి తెలుసుకోవడానికి ఈ పరికరాలు ఉపయోగపడతాయని వారు వివరించారు. ఈ పరికరాలతో కాంక్రీట్ లోని కడ్డీలు తుప్పు పట్టడం, కాంక్రీట్ కవర్ మొదలైన విషయాలు తెలుసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి నరేష్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ డి గౌస్ పీర, రఘునాథరెడ్డి, అశ్రఫ్ అలీ, హనీఫ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ సమాజంలోని విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్య సించాలని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు పట్టణంలోని సాయి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య గొప్ప ఆయుధమని భవిష్యత్తులో ఉన్నత విద్యతో ఉన్నత స్థాయికి చేరవచ్చని సమాజంలోని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతోనే విద్యను అభ్యసిం చాలని వారు అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ఆదర్శ విద్యా నికేతన్ కంచిరాజు చెంగల్ రాజు, కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు, ముత్యాల కిషోర్ పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా ఛాంపియన్స్ రాజంపేట జట్టు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ యుటిఎఫ్ స్వర్ణోత్స వాల సందర్భంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరికీ రాయచోటి లో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీలలో అన్నమయ్య జిల్లా లోని రాజంపేట డివిజన్ జట్టు ఛాంపియన్స్ గా నిలిచారు. వాలీబాల్ ,చెస్, క్యారమ్స్, షటిల్ డబుల్స్ మరియు సింగిల్స్ లలో విజయం సాధించి రాజంపేట జుట్టు ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది .వాలీబాల్ నందు ప్రసాద్, భాస్కర్, ఈశ్వర్ నాయక్, సురేంద్ర, సాయిరాం, అబ్దుల్లా, బాలశేఖర్ విజయం సాధించారు. క్యారమ్స్ నందు రమేష్ జోషి, సుధాకర్ విజయం సాధించడం జరిగింది. చెస్ నందు రమేష్ జోషి విజయం సాధించాడు. షటిల్ సింగిల్స్ నందు ఈశ్వర్ నాయక్ డబుల్స్ నందు ఈశ్వర్ నాయక్, చంద్రకుమార్‌లు విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిల్లా హరిప్రసాద్ గారు మరియు జాబీర్ గారు మాట్లాడుతూ ఇక్కడ సెలెక్ట్ అయిన వారు అక్టోబర్ నాలుగు ,ఐదు ,ఆరు తేదీలలో రాష్ట్ర స్థాయిలో గుంటూరులో జరిగేటువంటి ఆటల పోటీలకు సిద్ధంగా ఉండాలని చెప్పడం జరిగింది. జిల్లా కార్యదర్శులు సివి రమణమూర్తి, వెంకట సుబ్బయ్య రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు మాట్లాడుతూ రాజంపేట జట్టు రాష్ట్రస్థాయిలో గెలిచి జిల్లాకు పేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది.

# బెస్ట్ సీసీ అవార్డు అందుకున్న గ్రామజ్యోతి డైరెక్టర్ సుభద్ర



మదనపల్లె,మేజర్ న్యూస్ : యుఆర్ఐ యునైటెడ్ రిలీజియన్స్ ఇనిషియేటివ్ ప్రపంచంలోని అన్ని మతాల సామరస్యం కోసం ప్రపంచ శాంతి,సహృద్భావం,సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమం యుఆర్ఐ అని సుభద్ర అన్నారు. 25 సంవత్సరాల క్రితం దక్షిణ భారత దేశంలో ప్రారంభమైన సిల్వర్ జూబ్లీ సందర్భంగా కేరళలో ఊటీ సమీపంలో కోటగిరి ప్రాంతంలో జోనల్ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గత పదిఏళ్ళుగా తాను అందిస్తున్న సేవలను,కృషిని నిరంతరం తాను యుఆర్ఐ కోసం శ్రమిస్తున్న విధానాన్ని గుర్తించి సౌత్ ఇండియా జోనల్ కౌన్సిల్ డాక్టర్ అబ్రహం,మత్తయి కుట్టి ఇతర పాలక వర్గం ప్రశంసించి తనకు బెస్ట్ సీసీ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవార్డుతోపాటు మెమొంటో ప్రశంసాపత్రాన్ని అందించి శాలువతో సన్మానించారు. తన సేవలను గుర్తించి అవార్డు అందజేయడం పట్ల యుఆర్ఐ టీంకి,డాక్టర్ అబ్రహంకి మరియు మత్తయి కుట్టికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వేకోడూరు తాసిల్దారుగా మెహబూబ్ చాంద్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు తాసిల్దారుగా ఎట్టకేలకు రాజంపేట నుండి రైల్వే కోడూరుకు వచ్చిన తాసిల్దార్ మెహబూబ్ చాంద్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పెండింగ్లో ఉన్న భూ సమస్యలను వేగవంతంగా పూర్తి చేస్తామని ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని అన్నారు. అనంతరం సిబ్బందితో డిటీ రెడ్డి ప్రసాద్, ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వోలు ఎమ్మార్వో తో చర్చించారు.

# ఏపీ మార్ట్ ఫర్నిచర్ షాప్‌ను ప్రారంభించిన మంత్రి



రాయచోటి, మేజర్ న్యూస్: రాయచోటిలో ఏర్పాటు చేసిన ఏపీ మార్ట్ ఫర్నిచర్ షాప్ దిన దినాభివృద్ధి చెందుతూ వినియోగ దారులకు సరసమైన ధరలకు వస్తువులను అందజేయాలని రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణం బంగ్లా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ మార్ట్ ఫర్నిచర్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ లో ఏర్పాటు చేసిన వస్తువులను, వాటి వివరాలను ఫర్నిచర్ షాప్ యజమాని ఆరిఫ్ మంత్రికి వివరించారు. నూతనంగా ఫర్నిచర్ షాప్‌ను ఏర్పాటు చేయడంతో యాజమాన్యానికి మంత్రి శుభాభినందనలు తెలియజేశారు. షాపునందలి వస్తువులను సరసమైన ధరలకు అందజేసి దినదినాభివృద్ధి చెందాలని, వ్యాపారంలో వారు మరింత ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఈ సంద ర్భంగా మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మార్ట్ ఫర్నిచర్ షాప్ యాజమాన్యం, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడా పోటీలలో సంబేపల్లి హైస్కూల్ విద్యార్థులు



సంబేపల్లి, మేజర్ న్యూస్: జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో సంబేపల్లి హైస్కూల్ నుండి 6 మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి, నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను సోమవారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన వారిలో ఖోఖో నందు అండర్ 14 విభాగంలో పవన్ కుమార్, అండర్ 17 విభాగంలో చైతన్య, కబడ్డీ నందు నాగచైతన్య రెడ్డి, అథ్లెటిక్స్ అండర్ 17 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో నిరంజన్, 1500 మీటర్లలో రెడ్డి రహిమాన్, 3000 మీటర్లలో రాజు అను విద్యార్థులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సురేంద్ర రాజు, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయ సారధి రెడ్డి, విజయ భాస్కర్, దేవ ప్రసాద్ రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ జిల్లా జట్టుకు మోడల్ స్కూల్ విద్యార్థులు



పుల్లంపేట, మేజర్ న్యూస్ ఎస్ జి ఎఫ్ అండర్ 17, అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ సాఫ్ట్ బాల్, బేస్ బాల్ క్రీడాకారుల ఎంపికలు జెడ్ పి హెచ్ ఎస్ మాసాపేట రాయచోటి లో సెలక్షన్స్ జరిగాయి. ఈ ఎంపికలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని జాస్మిన్ అండర్ 17 విభాగంలో అత్యధిక ప్రతిభ కనపరచి అలాగే అండర్ 14 బాయ్స్ విభాగంలో సాంబశివుడు అత్యధిక ప్రతిభ కనపరచి అలాగే అండర్ 17 బేస్బాల్ విభాగంలో హేమంత్ అత్యధిక ప్రతిభ కనబరిచి ఈ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి జరిగే పోటీలకు ఎంపికయ్యారు.

# అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధించి ఎప్పటికప్పుడు అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశిం చారు. రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తోందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీసాయి విద్యార్థికి అభినందన




రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయ చోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూ టర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగపు నాలుగవ సంవత్సరం విద్యార్థి ఫిర్దోస్ ఖాన్ అండర్ జేఎన్టీయూఏ యూనివర్సిటీ లెవెల్ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికయ్యాడని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన కళాశాల విద్యార్థిని జె.ఎన్.టి.యు అనంతపురం ఫిజికల్ డైరెక్టర్ జోజి రెడ్డి అభినందించారని తెలియజేస్తూ విద్యార్థులు క్రీడల ప్రతిభ కనపరచడం వలన క్రీడల కోటాలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని శారీరక, మానసిక ఉల్లాసం పొందవచ్చని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ విద్యార్థికి యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేసి పథకాల సాధనకు ప్రోత్సాహాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, వివిధవిభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా డాక్టర్ హేమకేశవులు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య విశ్వవిద్యా లయంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ ఓ హేమ కేశవులకు ఐ.ఎస్.టీ.ఈ (ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) ఆంధ్రప్రదేశ్ సెక్షన్ వారిచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం నందు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమకేశవులు మాట్లాడుతూ తాను ఇరవై ఐదు సంవత్సరాలుగా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యారంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించిందన్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి.గంగిరెడ్డి, ప్రోఛాన్సలర్ సి అభిషేక్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, హెచ్ఓడీ డాక్టర్ ఎం పద్మలలిత, అధ్యాపక బృందం డాక్టర్ హేమకేశవులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ హేమకేశవులకు ఈ అవార్డు లభించడం ఎంతో ఆనందదాయకమన్నారు.

# వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం..!

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రాల నుండి జిల్లా స్థాయి ఆసుపత్రులకు అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. దశల వారీగా రాష్ట్రంలో ఇప్పటికే మంజూరైన వైద్యకళాశాలలను పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి కోరారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా మార్పును తీసుకు రావాలని అన్ని విభాగాల వైద్యాధికారులకు మంత్రి సూచించారు. అనంతరం కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ, వైద్యసేవలను సక్రమంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం, జిల్ ప్రజా ప్రతినిధుల సహకారం సత్ఫలితాలను అందిస్తోందనిస్తోందన్నారు. గతం కంటే ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సదుపాయాలు, వైద్యసేవలు మెరుగ్గా అందుతున్నాయని.. ఈ కార్యక్రమంలో.. ప్రాంతీయ వైద్య సంచాలకులు డా. శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, సూపర్ స్పెషాలిటీ సూపరింటెండెంట్ డా. సురేశ్వర్ రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపల్ డా. సురేఖ, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, సూపర్ స్పెషాలిటీ బ్లాక్ సూపరింటెండెంట్ డా. సురేశ్వర్ రెడ్డి, కార్డియాలజీ విభాగాదిపతి డా.రాజశేఖర్, వైద్యులు, మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది హాజరయ్యారు.

# విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

### విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి సిఐటియు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: విద్యుత్ కార్మికులు సమస్యలపై సోమవారం ఉదయం స్థానిక పోరుమామిళ్ల ఎస్పీడీసీఎల్, డిఈఈ కార్యాలయం వద్ద సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్రకి విద్యుత్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ 23,500 మంది విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. 2022 పిఆర్సి అరియర్స్ ఇవ్వాలన్నారు. కొత్త ఆపరేటర్లకు పాత ఆపరేటర్లకు సమానంగా జీవితాలు ఇవ్వాలన్నారు.ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్‌మెన్‌ను నియమించాలన్నారు. మీటర్ బిల్ ఏజెన్సీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎస్పిఎం కార్మికులకు కనీస వేతనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలనీ తదితర డిమాండ్లను పరిష్కరించాలని భవిష్యత్తు పోరాటానికి జిల్లాలోని విద్యుత్ కార్మికులందరూ పెద్ద ఎత్తున సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ ధర్నా లో సిఐటియు నౌషాద్ సబ్ డివిజన్ అధ్యక్షులు. వీరారెడ్డి. ఈశ్వర్. సురేష్. నారాయణరెడ్డి. పటాన్ మహబూబ్ పీరా. చెన్న కృష్ణ. జయరాం. యూసుఫ్. రమేష్. ఖాజా బాలాజీ. పాండురంగస్వామి. నబీ బాలయ్య శేఖర్. మహేష్. సలోమి., పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణ మన బాధ్యత దేరంగుల జగదీష్



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్షను పల్లెపల్లెకు తీసుకెళ్ళాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు సోమవారం సాయంత్రం దొండపాడు లో ఉన్న పురాతన శివాలయంలో జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ సతీసమేతంగా దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్, సురేంద్ర, కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 3 నుంచి కన్నెతీర్థం నందు కనితి శరన్నవరాత్రి ఉత్సవాలు



జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: జమ్మలమడుగు మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కన్యతీర్థంలోని శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శివనాథ్ రెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు వివిధ అవతారాల్లో దర్శనమిస్తారని, భక్తులు దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులగురని వారు కోరారు.

# రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ అవినీతి పై చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ఆర్టిఐ చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లా మొత్తం అవినీతి మయం, నిర్లక్ష్యంతో నిండిపోయిన రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ అఫీషియల్ అనఫీషియల్ ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్టిఐ చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య కోరారు సోమవారం కలెక్టరేట్ లో ప్రజా పిర్యాదు ల భవనం లో జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వల్ల ప్రజలకు అన్యాయం, అసౌకర్యం ఆలస్యం జరుగుతోందిని ఆవేదన వ్యక్తంచేశారు జిల్లాలోని అన్ని రిజిస్ట్రేషన్ ఆఫీసులలో రూల్స్ ప్రకారం ఉద్యోగులు నడుచుకోక ఇష్టం వచ్చినట్టు అక్రమంగా ఆఫీసు వ్యవహారాలను నడుపుతున్నారని ఆరోపించారు ప్రజల నుండి ధనాన్ని అధికంగా దోచుకుంటూ నానా అవస్థలు పెడుతున్నారని చెప్పారు. కడప జిల్లాలోని అన్ని రిజిస్ట్రేషన్ ఆఫీసులలో ఆర్ హెచ్ ఇ సి ,నకలు,సెర్చ్ సర్వీసులు పొందుటకు వసూలు చేయు ఫీజులను దాదాపు 30% ఎక్కువ వసూలు చేస్తూ రసీదులు ఇవ్వడం లేదన్నారు సదరు సర్వీసులకు వసూలు చేసే ఫీజుల గురించి ఎటువంటి నోటిఫికేషన్ బోర్డు పెట్టడం లేదు.సకాలంలో అందించడం లేదని విమర్శించారు. సర్వీసుల కాపీలను తక్కువ క్వాలిటీ లో ఇస్తూ జనాలను ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు ఇందులో మాజీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్తార్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ ఉపాధ్యక్షుడు షేక్ అమిర్ భాష ,మాజీ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం

### దీపారాధన చేసిన ఎన్డీఏ నాయకులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు ఎన్డీఏ కూటమి నాయకులు సంఘీభావం తెలిపారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దీపారాధన చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అన్యమత ఉద్యోగుల నిర్వాకం కారణంగా దేవుని ప్రసాదం అపవిత్రమైందన్నారు. తిరుమల పవిత్రతను కాపాడే బాధ్యత హిందువులపై ఉందని, తమ ఇంట్లో దీపాలు వెలిగించి, దీక్షకు మద్దతుగా నిలవాలన్నారు. ఎన్డీఏ నాయకులు వీరభద్ర, గాలిహరిప్రసాద్, దొంతు సుమన్, నరేంద్రబాబు, దేవ, మల్లికార్జున, సాయి, హరి, నాగేంద్ర, శ్రీహరి పాల్గొన్నారు.

# కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

### మంత్రికి వినతిపత్రం ఇచ్చిన విద్యార్థి సంఘం నాయకులు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన కడప ఉక్కు పరిశ్రమ కోసం కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కి విద్యార్థి సంఘ నాయకులు రవిశంకర్ రెడ్డి, జయవర్ధన్, సుబ్బారాయుడు, శంకర్, లు కలిసి జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రికి మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఒక్కో పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వాల ముందుకు రాకపోవడం చాలా బాధాకరమని, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే అనేక వేల మంది కి ప్రత్యక్షంగానూ పరోక్షంగాను ఉపాధి అవకాశాలు దొరుకుతా యని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వాలు మూడు ప్రదేశాలలో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారు తప్ప పని నిర్మాణం చేయడంలో అలసత్వం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ జరిగితే అనేక వేల కుటుంబాలు రోడ్డున పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. అలాగే పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించ లెమని రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కౌన్సిలింగ్‌కి లేఖ రాయడం చాలా బాధాకరమన్నారు. రాయలసీమ ప్రాంతంలోని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. ఇందులో నాయకులు నాగేంద్ర ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మకు ప్రత్యేక పూజలు



జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్: జమ్మల మడుగు మండలం పరిధిలోని పెద్దదండ్లూరు గ్రామ సమీపంలోని పెన్నానది ఒడ్డున వెలిసిన గంగమ్మకు బుధవారం భాద్రపదం శుద్ధ పౌర్ణమి సందర్భంగా గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామానికి చెందిన జై చంద్ర అమ్మవారి అలంకరణకు 20వేలకు పైగా గాజులు ఉపయోగించి, శ్రీ చక్ర పూజా సహస్రనామ అభిషేకాలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# జీవన శైలిలో మార్పుల వల్లే దంత సమస్యలు

## మంత్రి సత్యకుమార్ యాదవ్



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : జీవన శైలిలో మార్పుల వల్ల ప్రస్తుతం దంత సంబంధ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వీటికి తగిన చికిత్స కోసం అత్యాధునిక వైద్య పరికరాలు అవసరం. ఆ కొరత తీరుస్తూ కడప ప్రభుత్వ దంత వైద్య కళాశాల, ఆస్పత్రిలో ఆధునిక రోగ నిర్ధారణ, చికిత్స యంత్రాలు సమకూర్చాం. వీటిని తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చా మన్నారు. కడప నగరంలోని ప్రభుత్వ దంత వైద్యకళాశాల, వైద్యశాలలో మినీ ఆడిటోరియం, సెంట్రల్‌ల్యాబ్‌లో అత్యాధునిక వైద్య పరికరాలను ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, ఎమ్మె ల్యే మాధవి రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# పోలీస్ అధికారుల సేవలు ప్రశంసనీయం

## అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :దాదాపు 35 సం.ల పాటు అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అదనపు ఎస్పీ(అడ్మిన్) ప్రకాష్ పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సెప్టెంబర్ నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను అదనపు ఎస్.పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్.పి మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధత తో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఐ టైటస్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు. పదవీ విరమణ సన్మానం పొందిన వారిలో ఎస్.ఐ .ప్రదీప్ కుమార్, ప్రొద్దుటూరు వన్ టౌన్ పి.ఎస్ ఎస్.ఐ. శివ శంకర్‌లు ఉన్నారు.

# వైయస్ కుటుంబ రాజకీయ ఎదుగుదలకు దోహద పడింది తూగుట్ల మధు కుటుంబమే



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గంలో వైఎస్ కుటుంబానికి రాజకీయంగా తూగుట్ల మధుసూదన్ రెడ్డి కుటుంబం ఎంతో చేసిందని తెదేపా నాయకులు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి వైయస్ కుటుంబానికి రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన వారి వెంటే ఉన్నారన్నారు. కానీ ఇది తెలియని కొంతమంది వైసిపి నాయకులు మధుకు రాజకీయ బిక్ష పెట్టింది వైయస్ కుటుంబమే అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకప్పుడు వేంపల్లిలో వైయస్ రాజశేఖర్ రెడ్డికి సంబంధించి జరిగిన ఒక ఘటనలో ప్రాణాలు కూడా లెక్కచేయకుండా అడ్డుగా నిలబడిన కుటుంబం తూట్ల కుటుంబం అన్నారు. వైయస్ కుటుంబం రాజకీయ ఎదుగుదల కోసం ఎన్నో కేసుల్లో కూడా, ఉండి జైలు పాలై వారి రాజకీయం కోసం కష్టపడింది తూగుట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు, పులివెందుల లో వైయస్ కుటుంబానికి రాజకీయ ఎదుగుదలకు ఎంత చేసిందో, వైయస్ కుటుంబ సభ్యులకు తెలుసునని అన్నారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన వంద రోజుల్లో ప్రజలకు ఎంతో చేసిందని అన్నారు, అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజల కడుపు నింపుతున్నారని, వృద్ధాప్య పింఛన్లు సంబంధించి 4000 రూపాయలు ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన ఘనత ప్రభుత్వం దేని అన్నారు, ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిల్ యాక్టర్ రద్దు, మెగా డీఎస్సీ, దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్, అన్ని పథకాలను తొందర్లోని నెరవేరుస్తారు అన్నారు, ప్రజలు కూడా చంద్రబాబు పరిపాలనను చూసి , మళ్లీ కూడా చంద్రబాబు పరిపాలనే వస్తుందని ప్రజల ధీమా వ్యక్తం చేస్తున్నారన్నారు. వైయస్ కుటుంబానికి అంత చేసిన తూగుట్ల కుటుంబానికి విమర్శించడం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో అంకల్ రెడ్డి పెద్ద రంగాపురం, సుబ్బారెడ్డ, చిన్నా రంగాపురం, శీను, ఉలిమేళ్ల, వెంకట శివ, బీసీనాయకులు, రాజ్ కుమార్, ఎస్‌సి నాయకులు, బాబా, అక్రమ్ , ఇస్మాయిల్. మైనార్టీ నాయకులు, ఇతర టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పురస్కార గ్రహీతకీ ఘన సన్మానం



వేంపల్లె, మేజర్‌న్యూస్: పర్యాటక పురస్కార గ్రహీత బాలగొండ గంగాధర్ కీ ఘన సన్మానం చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు శాలువ కప్పి, అభినందనలు తెలిపారు. అలాగే ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యాటక రంగంపై విశిష్ట రచనలు చేసి, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు పొందిన బి.గాంగధర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకునిగా తమ మధ్య ఉండడం అదృష్టమన్నారు. కడప ప్రభుత్వ మహిళా కళాశాలలో పర్యాటక కోర్సు ప్రారంభించి, వందలాది విధ్యార్ధులను నిపుణులుగా తయారు చేశారని, అనేక వ్యాస రచనలతో ప్రతిష్టాత్మకమైన అవార్డు పొందారని కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు సతీష్, శ్రీకాంత్ రెడ్డి, నాగలక్ష్మి, మల్లేశ్వరమ్మ, మాధవరావు, సుధాకర్, రామకృష్ణ, అరవింద్, షఫివుద్దీన్, రాజరెడ్డి, జనార్దన్, పిడి తేజేంద్ర, సిబ్బంది గంగాధర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉచిత విత్తనాలను సద్వినియోగించుకోండి

## వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా అందించే ప్రొద్దు తిరుగుడు విత్తనాలను రైతులు సద్విని యోగించుకోవాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంక టకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని తిమ్మాపురం గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు ఉచితంగా రెండు కేజీల ప్రొద్దు తిరుగుడు విత్తన ప్యాకెట్లు నందివడం జరుగుతుందని ఈ మినీ కిట్స్ ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అని తెలిపారు. సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ రైతు సేవా కేంద్రం పరిధిలోని అనేక మంది రైతులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసిన సీఐ శ్రీనివాసులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 40 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పోరుమామిళ్ళ స్టేషన్ ఆవరణలో ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో ద్విచక్ర వాహనాలు నెంబర్ ప్లేట్లు లేకుండా చాలావరకు తిరుగుతున్నాయని తమ దృష్టికి రావడంతో అటువంటి వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం వాటి రికార్డు లు పరిశీలించి వారికీ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, అలాగే మరల పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ పత్రాలు ప్రతి వాహనానికి తప్పనిసరిగా ఉండాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, గతంలో ఒకసారి కౌన్సిలర్ ఇవ్వడం జరిగిందని ఇదే తరహాలో మరల పునరావృత్తం అయితే కఠిన చర్యలు ఉంటాయని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరంగి అనురాధకు సేవారత్న పురస్కారం

కడప మేజర్‌న్యూస్ : మంచి చేయాలనే సంకల్పం మనకు ఉండాలి ఎన్నో విధాలుగా మానవత్వం చాటొచ్చని సిరంగి అనురాధ అన్నారు, శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా సేవలు అందిస్తున్న సేవా మూర్తులను గుర్తించి సేవకులకు సేవా రత్న పురస్కారం అందించారు, కడప ప్రెస్‌క్లబ్ నందు సేవా రత్న పురస్కారం అందుకున్న వ్యక్తిగత ఉపాధ్యాయురాలు సిరంగి అనురాధ, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ సేవకు నిరాజనం నాకు వచ్చిన సేవా రత్న పురస్కారం అన్నారు, మానవునిగా ఉంటూ సేవ చేయాలనుకుంటే ఎన్నో విధాలుగా మనకు తోచిన విధంగా సేవలు అందించవచ్చు అన్నారు, నిజమైన సేవ ఎలాంటి ప్రాప్తి ఆశించకుండా చేపడుతుందన్నారు, సేవ చేయాలంటే డబ్బులే ఉండాలన్నది లేదు, మనలో ఏముందో అదే పంచవచ్చు నాలో విద్యను అందించే శక్తి ఉంది కాబట్టి వ్యక్తిగత ఉపాధ్యాయురాలుగా నాకు తోచిన కాడికి కొంతమంది కైనా విద్యను అందించాలన్నదే నా సంకల్పం అన్నారు, నేను సేవ చేయడంలో నా మానవత్వం, సేవను గుర్తించడం ఆ సేవ యొక్క పరమార్థం అన్నారు, నా సేవను గుర్తించి నాకు ఘనంగా సన్మానం చేసి శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో సేవా రత్న పురస్కారం అందించినందుకు నాకు ఇది మరింత ప్రోత్సా హాన్ని కలిగిస్తుంది అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లాలో సేవలందిస్తున్న సేవ మూర్తులు తదితరులు పాల్గొన్నారు..




# నేడు మండలంలో4959 మందికి పింఛన్లు పంపిణీకి సిద్ధం : ఎంపీడీవో మాబుబీ



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని మొత్తం పింఛన్లు 4959 మందికి పింఛన్లు పంపిణీకి సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ఎంపీడీవో మహబూబీ అన్నారు ఎంపీడీవో మాబుబీ మాట్లాడుతూ వికలాంగులకు డప్పు కళాకారులకు వృద్ధులకు వితంతువులకు వీటన్నింటికీ నేడు అక్టోబర్ ఒకటవ తేదీన 11 గంటల్లోపు 100% పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో తెలిపారు

# రెవెన్యూ మంత్రిని కలసిన సిద్ధవటం టిడిపి నాయకులు




సిద్ధవటం మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్‌ను సోమవారం ఉదయం విజయవాడ రాష్ట్ర టిడిపి కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి రాజంపేట నియోజక వర్గం, సిద్ధవటం మండలం లోని పలు సమస్యల మీద వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, మండల నాయకులు మంత్రి వర్యులను కలసి పెద్దపల్లి గ్రామపంచాయతీలోని మందపల్లి గ్రామ పొలాలు ఆన్లైన్ గురించి మంత్రికి వివరించడం జరిగిందన్నారు మంత్రి వర్యులు సంబంధిత అధికారులతో చర్చించి సమస్య త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు అనంతరం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ బీ టీ నాయుడు ను భేటీ కావడం జరిగిందన్నారు

# యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించడానికే అన్వేషణ పోటీలు

**- మిట్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్**




కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదన పల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు అన్వేషణ పోటీలను విద్యార్థులకు నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ పేర్కొన్నారు.యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించడానికి మరియు మావిద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అన్వేషణ వంటి వేదికలను అందించడానికి కళాశాల ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని అన్నారు.కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగము వారు నిర్వహించిన ఇందులో భాగంగా విద్యార్థులు ప్రస్తుతం ఉన్న టెక్నాలజీలలో వారికి ఉన్న ఆలోచనలు వారు అభివృద్ధి చేసిన నూతన ఆవిష్కరణలను ఈ పోటీలలో ప్రదర్శించినట్లు ఆయన అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ బలరాం, అగస్త్య ఫౌండేషన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికత, సుస్థిరత, ఆరోగ్య సంరక్షణ, విద్య వ్యవస్థాపకత వంటి రంగాలలో వాస్తవ ప్రపంచ సవాళ్లపై దృష్టి సారించే ఆలోచనలను ప్రదర్శించడం ద్వారా వివిధ విభాగాలలోని విద్యార్థుల నుండి అన్వేషణ ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ఏర్పరిచిందన్నారు. మొత్తం 87 బృందాలు 150 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) కో–ఆర్డినేటర్ డాక్టర్ గోపాల కృష్ణన్, డాక్టర్ కిరణ్ కుమార్ దుర్గా చరణ్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**- సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రకాష్ రత్నబాబు**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయపు అధికారులు, సిబ్బంది స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం బెంగళూరు రోడ్డులోని జీఆర్టీ విద్యార్థులతో కలిసి పాఠశాల మైదానాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ పిల్ల ప్రకాష్ రత్నబాబు,ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ చుక్కల నవీన్ మాట్లాడుతూ సంస్కార్ స్వచ్ఛత,స్వభావ్ స్వచ్ఛత అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ –2024కు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమాలలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు.ఇందు

# స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన గ్యారంపల్లి కళాశాల విద్యార్థులు




కేవీ పల్లి మేజర్ న్యూస్ కే.వీ .పల్లి మండలంలో గ్యారంపల్లి, ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో 20 మంది విద్యార్థులు స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ –19 పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చెన్నకేశవులు ఒక ప్రకటనలో తెలియజేశారు. తిరుపతిలో 27వ తేదీన జరిగిన 800 మరియు 1600 మీటర్స్ అంతర జిల్లా పరుగుల పందెంలో నూరు మొహమ్మద్ రాష్ట్ర జట్టుకు సెలెక్ట్ అయ్యాడు. చంద్రగిరిలో 28వ తేదీన అంతర్ జిల్లా సెలక్షన్స్ లో ఉద్భవ ముని, రాష్ట్ర ఫుట్బాల్ జట్టుకు ఎంపికయ్యాడు. మదనపల్లెలో 29వ తేదీన జరిగిన నెట్ బాల్ పోటీలలో సందీప్, ఫయాజ్, గురు మధు, చరన్ బాస్కెట్ బాలునందు హనుమంతు ఎంపికయ్యారు. గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాల లో 29వ తేదీన జరిగిన అంతర్ జిల్లా సెలక్షన్స్ లో హ్యాండ్ బాల్ గేమ్ నందు హర్ష, మహేష్ నాయక్, చంద్ర, మనోజ్, నాగ దినేష్, గిరి వర్ధన్ త్రోబాల్ నందు భువన్, క్రిష్ణ కీర్తన్, నరేంద్ర టెన్నికాయిట్ నందు గురు వర్ధన్ రబ్బి గేమ్ నందు హేమంత్, శ్రీనివాసులు, రాకేష్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. అన్ని రకాల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో కళాశాల విద్యార్థులు ఎంపిక కావడానికి కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నకేశవులు, స్టూడెంట్ అడ్వైసర్ డాక్టర్ రమాదేవి, లెక్చరర్స్ సౌజన్య మొదలగువారు అభినందించారు.

# హార్సిలీహిల్స్ టోల్ గేట్ వసూలుకు ముగిసిన వేలం

**- రూ.45.20 లక్షలకు దక్కించుకున్న సి.అనిల్ కుమార్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ కు వాహనాల ప్రవేశ రుసుం వసూలుకు సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు.ఈ వేలం పాటలో పీలేరు నియోజకవర్గం,కలకడ మండలం,దొడ్డిపల్లికి చెందిన కే.అనిల్ కుమార్ 45.20 లక్షలకు హెచ్చు పాటపాడి దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏడాది కాలానికిగాను ఈ వేలంపాట నిర్వహించడం జరిగిందని,హార్సిలీ కొండపైకి వెళ్లే ద్విచక్ర వాహనానికి రూ.50,ఆటోలకు రూ.70,కార్లకు రూ.100,పెద్దవాహనాలకు రూ.200లుగా ప్రవేశ రుసుము ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ నిబంధనల మేరకే వాహనాల వద్ద రుసుం తీసుకోవాలని ఆయన సూచించారు.గత ఏడాది రూ.27.30 లక్షలకే గేటు వసూలును దక్కించుకోగా,ఈ ఏడాది చాలా మంది పోటీ పడడంతో రూ.45.20 లక్షలు పలకడంతో ప్రభుత్వం ఆదాయం పెరిగిందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వేలంపాటదారులు,సబ్ కలెక్టర్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా సామాగ్రి పంపిణీ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: బొమ్మ వరం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపనంద రెడ్డి సూచనల మేరకు పేద విద్యార్థులకు ఉమ్మల రాజు సుబ్బరాజు సొంత నిధులతో సుమారు 120 మందికి నోట్ బుక్స్, పెన్నులు, డ్రాయింగ్ స్కేలు, లబ్బర్లు, తదితర పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా తుమ్మల రాజు సుబ్బరాజు మాట్లాడుతూ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సూచనల మేరకు మా నాయకుడు రూపానందరెడ్డిని ఆదర్శంగా తీసుకుని పేద విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందన్నారు తెలుగుదేశంపా పార్టీ రూపానంద రెడ్డి వరలక్ష్మి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించిన సేవలు అమోఘం హర్షదాయకమన్నారు పేదల పక్షాన పేదల పక్షపాతిగా సేవలందించిన వినూతన అధినాయకుడు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రూపానంద రెడ్డి అని సుబ్బరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు ఉమ్మల రాజు పిచ్చి రాజు మాజీ సర్పంచ్ శకునాల నరసింహ రాజు గడ్డం సాంబశివరావు శకునాల శివరాజు చక్రవర్తులు అనంతరాజు సిమెంట్ డీలర్ ఉమ్మల రాజు సుబ్బరాజు శకునాల నరసింహారాజు పాల్గొన్నారు

# బృందావనాలతో పంచాయతీలకు ఆర్థికలబ్ధి చేకూరుతుంది

**ఈఓఆర్డి దిలీప్ కుమార్ నాయక్**



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లోని బృందావనాల (డంపింగ్ యార్డ్) తో గ్రామపంచాయతీల పారిశుధ్యం తో పాటు ఆర్థిక లబ్ది చేకూరుతుందని ఈఓ ఆర్‌డి దిలీప్ కుమార్ నాయక్ తెలిపారు. సోమవారం ఆయన మండలంలోని ఎర్రసానిపల్లి పంచాయతీ లోని బృందావనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలోని గ్రామాలలో సేకరించిన తడి, పొడి చెత్తను సేకరించి బృందావనానికి తరలించి అక్కడ ఏర్పాటు చేసిన తొట్లలో నిక్షిప్తం చేసి ఇది ఎరువుగా మారిన తర్వాత ఆ ఎరువును రైతులకు అమ్మడం జరుగుతుందన్నారు. రైతులు సైతం ఈ సేంద్రియ ఎరువును పంటలకు ఉపయోగించి పర్యావరణ పరిరక్షణ తోపాటు మానవాళి ఆరోగ్య పరిరక్షణకు పరోక్షంగా సహకరించినట్లేనని తెలిపారు. పంచాయతీలలోని గ్రీన్ అంబాసిడర్లు ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి గ్రామాల్లో పారిశుధ్యానికి పెద్దపీట వేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆదినారాయణ, ఎద్దుల వారి పల్లి సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ముద్దల దొడ్డిలో సబ్సిడీ ఉలవలపంపిణీ

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం బాలి రెడ్డి గారి పల్లె (ముద్దల దొడ్డి) పంచాయతీలో సోమవారం స్థానిక రైతులకు టిడిపి నాయకులు ఉలవలు పంపిణీ చేశారు. ఉదయం గ్రామ రైతు భరోసా కేంద్రంలో తెలుగుదేశం రాజంపేట పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు మలిగి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికి వదిలేశారని నేటి టిడిపి కూటమి ప్రభుత్వం 100 రోజుల్లోనే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన చేస్తున్న కొనియాడారు. రైతులు తమ బీడు భూముల్లో ఉలవలు విత్తుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరికి చంద్రారెడ్డి, అప్పిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివ శంకర్ రెడ్డి, చంద్రారెడ్డి,



నరసింహులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు అంబేద్కర్, జయరాం, టిడిపి కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా పట్టణాభివృద్ధి

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**అర్హులందరికీ పింఛన్లు, ఇళ్లు మంజూరు**
**దీపావళి నుంచి మూడు సిలిండర్లు పంపిణీ**
**రెవిన్యూ పెంచడానికి మున్సిపల్ కాంప్లెక్స్ ఏర్పాటు**





**రాయచోటి, మేజర్ న్యూస్ :**
రాజకీయాలకతీతంగా రాయచోటి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి మున్సిపల్ సభా భవనంలో చైర్మన్ ఫయాజ్ భాషా అధ్యక్షతన పురపాలక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడి 110 రోజులు అయిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం డీఎస్సీతో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగు తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని, దసరా నుంచి రాష్ట్రంలో పేదలకు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వ బోతున్నామని ఆయన పేర్కొ న్నారు. త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కూడా మహిళ లకు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వాలు, నాయకులు మారినా ప్రజలకు మంచి చేయడమే నా నినాదం అన్నారు. రాజకీయా లకు అతీతంగా రాయచోటి పురపాలకలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. వెలుగల్లి నీటి పథకం ద్వారా పట్టణానికి తాగునీరు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాయచోటి మార్కెట్ యార్డును పునరుద్ధరించడం, అన్ని వర్గాలకు సంబంధించి స్మశాన వాటికలను ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలో కుక్కల సమస్య ఉన్నట్లు నా దృష్టికి వచ్చిందని దాని పరిష్కా రానికి కూడా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాయచోటి పట్టణంలో చాలా చోట్ల పాత విద్యుత్ స్తంభాలు ఉన్నాయని వాటిని తొలగించి కొత్తపోల్స్ ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆదేశించారు. అంతకు ముందుగా కౌన్సిల్ సమావేశం లో సభ్యులు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటినీ పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సి పల్ కమిషనర్‌కు మంత్రి సూచించారు. అనం తరం మొదటి సారి మంత్రి హెరీదాలో కౌన్సిల్ సమావేశానికి విచ్చే సిన రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాయచోటి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులందరూ సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

**గేటు ద్వారా అధిక వసూలు :**
గేటు ద్వారా అధిక వసూలు చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజ్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఫైర్ అయ్యారు. గతంలో పాలక వర్గంతో చర్చించి గేటు వసూలు చేసే వారు. కానీ ప్రస్తుతం ఎవ్వరికి తెలియకుండా గేటును రూ.3.75 లక్షలకు అతి తక్కువగా అప్పగించారని తెలిపారు. గేటును దక్కించుకున్న వారు ఒక్క తోపుడు బండికి రూ.2 వసూలు చేయాలి అందుకు అధికంగా రూ.20 వసూలు చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. రౌడీలు మాదిరిగా గేటు వసూలు చేస్తూ రౌడీ రాజ్యంగా చేస్తున్నారన్నారు . గేటు వసూలు చేసే వారికి ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్, చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయండి

### అదనపు ఎస్.పి ప్రకాష్ బాబు

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజలు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు పోలీ సు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ఫిర్యాదులకు అత్య ధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో మహిళా పోలీస్‌స్టేషన్ డి.ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.



# దాతల సహకారం అమోఘం

యర్రగుంట్ల మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, దాతల సహకారం వల్ల విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి అన్నారు. ఈరోజు పాఠశాలలో పూర్వ విద్యార్థి ఎర్రం రెడ్డి ఈశ్వర ప్రసాద్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సుమారు రూ.2.50 లక్షల తో విద్యార్థుల సౌకర్యార్థం సైకిల్ స్టాండ్ కు కాంక్రీట్ ఫ్లోరింగ్ వేయించారన్నారు. అలాగే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు 1991-92 సంవత్సర పూర్వపు విద్యార్థులు రూ.10116 వేలు నగదును అంద జేస్తున్నారని అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి పాఠశాలకు కావలసిన వసతులపై అడిగిన వెంటనే కాదనకుండా ఎర్రం రెడ్డి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి ద్రాతృత్వంతో అందజేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి ఎర్రం రెడ్డి ఈశ్వర ప్రసాద్‌రెడ్డిని పాఠశాల తరపున ఉపాధ్యాయుల బృందం సాలువాలతో పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుపాకుల చంద్ర ఓబు ల రెడ్డిలతో పాటు ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**అన్నమాచార్య యూనివర్సిటీ విద్యార్థులకు**

# "కడప సేవారత్న పురస్కారం"



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ, ఈఈఈ విభాగానికి చెందిన విద్యార్థులు సామాజిక సేవలో ముందుండి విశేష సేవలందించడంతో శ్రీ వెంకట లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, కడప వారు "కడప సేవారత్న పురస్కారం"తో గౌరవించారు. ఈ సత్కారం అందుకున్న విద్యార్థులు: వి. నితిన్ రెడ్డి, బి. జహనబి, ఏ. వేను కుమార్. వీరు "వి ఆర్ విత్ యూ" అనే సామాజిక సేవా సంస్థ ద్వారా సామాజిక సేవలో నిమగ్నమై, నిరుపేదలు, అనాథలు, అవసరమైన వారికి సహాయం చేస్తున్నారు. విద్యార్థుల ఈ విశేష కృషిని గుర్తించి, శ్రీ వెంకట లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారు వీరిని ఘనంగా సన్మానించారు. వీరు చేస్తున్న సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, వారి కృషి అభినందనీయమని, విశ్వవిద్యాలయం గర్వంగా భావిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం ద్వారా యువతకు సామాజిక సేవకు ప్రోత్సాహం కలగడం హర్షణీయమని ఈఈఈ విభాగం హెచ్.ఓ.డి డాక్టర్ ఎం. పద్మ లలిత , డాక్టర్ పసల గోపిలు అభినందనలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొనాలని, సమాజం పట్ల బాధ్యతగా ముందుకు రావాలని విద్యార్థులందరికి యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, ప్రో ఛాన్సలర్ సి అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌ఎంవి నారాయణ సూచించారు.

# నూతన సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన బి. శ్రీనివాసులు

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణ నూతన సబ్ రిజిస్ట్రార్‌గా శ్రీనివాసులు పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో చిట్వేలి సబ్ రిజిస్టర్ గా పనిచేస్తూ బదిలీపై రాజంపేటకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ పార్వతి ప్రొద్దుటూరుకి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులుకి పలువురు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.



# బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలను సందర్శించిన ఆరోగ్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

## బీరం అధినేత సుబ్బారెడ్డిని సన్మానించిన మంత్రి



చెన్నూరు,ఖాజీపేట, మేజర్‌న్యూస్ : నిరాడంబరుడు,సత్యశీలి, మంచికి మారుపేరు ధర్మవరం ఎమ్మెల్యే,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య,కుటుంబ సంక్షేమం, వైద్య,విద్యాశాఖ మంత్రి అయిన సత్య కుమార్ యాదవ్ సోమవారం బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డిని పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ముందు నడిచేవాడు నాయకుడు కాదని వెనుక నుంచి నడిపించే వాడే నిజమైన నాయకుడని అన్నారు. బిజెపి ఉపాధ్యక్షులుగా నియమతులైన బీరం సుబ్బారెడ్డి అతి తక్కువ కాలంలోనే 3600 మందిని బిజెపి కుటుంబ సభ్యులుగా చేర్చడం హర్షించదగిన విషయమన్నారు. నిబద్ధతతో పనిచేసేవారు ఎప్పుడు ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. అధిష్టానం అప్పగించిన పనిని చిత్తశుద్ధితో,నిబద్దతతో చేసేవారికి ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుం దన్నారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్,పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేంచందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్లయ్య కొండ ఈఓగా మునిరాజా బాధ్యతల స్వీకరణ



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె కు సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ముని రాజా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎక్కడ పనిచేస్తున్న రమణ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో మునిరాజా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి వందలాదిమంది భక్తుల సమక్షంలో ఈవోగా బాధ్యత లు స్వీకరించారు. ఆయనకు ఆలయ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామి, మల్లయ్య కొండ కళాకారుల మండలి సభ్యులు, వందలాదిమంది భక్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జై చంద్రారెడ్డి, అధికార పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంగంపేటలో సక్షం అంగన్వాడీ కార్యక్రమంలో చంద్రమోహన్

ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సక్షం అంగన్వాడీ, జాతీయ పోషణ మాసం ముగింపు కార్యక్రమం మంగంపేటలో అట్టహాసంగా జరిగింది. భారతదేశంలో మొత్తం 11000 సక్షం అంగన్వాడీలు మంజూరు కాగా, రైల్వే కోడూరులో మూడు మండలాలకి 61 అంగన్వాడీలు మంజూరు కాగా, ఇందులో భాగంగా మంగంపేట ఆర్ ఆర్ 1 సక్షం అంగన్వాడిని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి అనుమలగుండం చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణీలకు బాలింతలు చిన్నపిల్లల ఆరోగ్యం మరియు వారికి ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ధ్యేయంగా ఆరోగ్యం పైన ఆహారం పైన పూర్తి అవగాహన కల్పిస్తూ చేపట్టిన కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం ద్వారా ఏర్పాటు చేయబడిన పోషకాహారాన్నిగర్భవతులకు చిన్న పిల్లల తల్లులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అనుములగుండం చంద్రమోహన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఎప్పుడు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేయడానికి అంగన్వాడి టీచర్స్ కి అధికారులకి గర్భవతులకు చిన్న పిల్లల తల్లిదండ్రులకు అందుబాటులో ఉంటానన్నారు అంగన్వాడీ ద్వారా అందజేసే ప్రతిదీ అధిక పోషక విలువలతో కలిగి తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని సంరక్షిస్తుందన్నారు ప్రతి ఒక్కరు అంగన్వాడి ద్వారా ఇచ్చే పోషకాహారాన్ని



తీసుకోవాలన్నారు. అనంతరం పులపుతూరి రామసబ్బారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రకృతి సిద్ధమైన ఆహార పదార్థాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు మునగాకు ప్రకృతి సిద్ధంగా లభించేదని ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు కార్య క్రమంలో ఐసిడిఎస్ అధికారి సిడిపిఓ సౌభాగ్యమ్మ సూపర్వైజర్ అనసూ యమ్మ ప్రవళిక సెక్రటరీ భాను ప్రకాష్ సర్పంచ్ సుధాకర్ టిడిపి నాయకు లు కల్లా చలపతి గ్రామంలోని గర్భవతులు చిన్న పల్లల తల్లులు చిన్న పిల్లలు పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ పిలుపుతో శివాలయంలో దీపారాధన



రాజంపేట ,మేజర్ న్యూస్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు సనాతన ధర్మ పరిరక్షణ కొరకు రాజంపేట పురాతన శివాలయంలో దీపా లు వెలిగించినట్లు జరిగింది అని రాయల సీమ ఎన్నికల జోన్ కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ తెలియజేసారు. ఆయన మాట్లా డుతూ గత వైసీపీ ప్రభుత్వం తిరుమల లడ్డు విషయంలో జరిగిన వ్యతిరేక పరిణా మల దృష్ట్యా రెండవ తారీఖున పవన్ కళ్యాణ్ అలిపిరి నుండి తిరుమలకి పాద యాత్ర చేసుకొని ఆ తరువాత స్వామి వారి దర్శనం ప్రాయాశ్చిత దీక్ష ద్వారా చేసుకొని హిందూ మతంను కాపాడుకోనేందుకు, మానవాళికి మంచి జరగాలి అని భగవంతుడుని ప్రార్థించిన పిమ్మట తిరుపతిలో సనాతన ధర్మం పరిరక్షణ కొరకు అనే మూడవ తారీఖున బహిరంగ సభ ఉంటుంది అని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవి శంకర్, రమణ కేవీ, నాయని నవీన్ పాల్గొన్నారు.

# చిట్వేలి మండల డిప్యూటీ తాసిల్దారిగా మోహన్ కృష్ణ



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అనునిత్యం ప్రజలతో ప్రత్యక్ష సంబంధం సమస్యల కోసం ఎక్కువగా ప్రజలు తాసిల్దార్ కార్యాలయానికి వస్తూ ఉంటారు గత కొన్ని నెలల నుంచి చిట్వేలికి పూర్తి స్థాయి అధికారులు అందుబాటులో లేక సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతూ ఉండేది నేడు డిప్యూటీ తాసిల్దారుగా మోహన్ కృష్ణ బాధ్యతలు స్వీకరించారు నందలూరు డిప్యూటీ తాసిల్దారిగా పనిచేస్తున్న మోహన్ కృష్ణ చిట్వేలికి బదిలీ కావడం జరిగింది. మోహన్ కృష్ణ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగదని అలాగే క్రింది స్థాయి సిబ్బందిని కూడా సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా నివేదికలు తనకు సమర్పించాలని ఆలస్యం జరిగితే సహించనని ఆయన హెచ్చరించారు మండలంలో ఎక్కడైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే కఠినంగా వ్యవహరిస్తానని తెలియజేశారు.

# చైతన్య సంస్థలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ పరిసరాల పరిశుభ్రతతో చుట్టుపక్కల ప్రాంతంలో చెత్తాచెదారం,సిబ్బంది శు భ్రం చేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రతే మన ధ్యేయమని, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, సిబ్బంది అందరూ స్వచ్ఛతే అధిక సేవ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి కర్తవ్య మన్నారు. సంస్థలోని సిబ్బంది, పిల్లలు వృద్ధులు పరిసరాలను శుభ్రం చేసి చెత్తను డస్ట్‌బిన్లలో పడేశారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా ఉద్యమంలో పాల్గొని, అంతటా పరిశుభ్రతను పాటించాలి, మనమందరం పరిశుభ్రత అధిక సేవా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరి కట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్,జనరల్ సెక్రెటరీ ఏ.కవిత రాణి,కోశాధికారి పట్నం గిరిజమ్మాల్, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు,ఆనంద వృద్ధాశ్రమం వృద్ధులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పనిసరి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పురుషోత్తమ రెడ్డి పనిచేస్తూ నేడు ఉద్యోగ విరమణ చేశాడు మంచితనం నిజాయితీ పట్టుదల ఆయన కు ఆయుధాలుగా ఉపయోగించుకుని తన బాధ్యతలను చక్కగా నిర్వహించాడు నేడు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బా రెడ్డి హాజరై మాట్లాడుతూ పురుషోత్తం రెడ్డి నిష్పక్షపాతంగా నిజాయితీగా విద్యాబోధన గావించి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లా డారు తరువాత సన్మాన గ్రహీత పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ చిట్వేలి మండలంలో పనిచేయడం గొప్ప విషయమని చిట్వేలి ప్రజలు హుందాగా వ్యవహరిస్తారని ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నని తెలియజేశారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈశ్వర్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు ఈశ్వరయ్యజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ శివశంకర్ రాజు చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సభ్యులు మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు సాయి జూనియర్ కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి ఇంచార్జ్ ప్రధానఉపాధ్యాయులు ప్రసాద్ బిజెపి మహిళనాయకురాలు సుబ్బలక్ష్మి కుటుంబ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# మర్యాదపూర్వకంగా నూతన తాసిల్దార్ని కలిసిన మంగంపేట కూటమి నాయకులు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ శ్రీధర్రావును టిడిపి సీనియర్ నాయకులు రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి అనుమలగుండం చంద్రమోహన్ ఓబులవారిపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి బిజెపి నాయకులు రామసుబ్బారెడ్డి కల్లా చలపతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మంగంపేట నష్టపరిహారం విషయమై వాళ్లు సమస్యలను చర్చించారు తాసిల్దారుతో అనుమలగుండం చంద్రమోహన్ మాట్లాడుతూ మంగంపేట బీసీలకు తీవ్రమైన నష్టం జరిగిందని బాధ్యత కుటుంబాలకు నష్టపరిహారం అందించి ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు అలాగే గత ప్రభుత్వంలో బి జెడ్ పాలసీ ద్వారా రాయిని అందజేసి ఉద్యోగాలు కల్పించాలన్నారు

# పద్మావతి కుటుంబ సభ్యులను పరామర్శించిన సాయి వికాస్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్:ఓబులవారిపల్లి మండలం బోటుమీద పల్లి గ్రామ వాస్తవ్యులు సన్నపనేని శివయ్య సతీమణి పద్మా వతమ్మ పెద్దకర్మ హాజరైన రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరై మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# త్వరలో నూతన మద్యం పాలసీ అమలు

## మద్యం నోటిఫికేషన్ త్వరలో విడుదల చేయనున్న ప్రభుత్వం.

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: మద్యం నోటిఫికేషన్ త్వరలో విడుదల చేయనున్న ప్రభుత్వం, మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ కట్టుదిట్టంగా, భద్రతా చర్యలు పాటిస్తూ, పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వక అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. సోమవారం కలెక్టరు చాంబర్సులో మద్యం దుకాణాల పాలసీపై జిల్లా కలెక్టర్ సంబంధిత ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ 2024 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలను కేటాయించుటకు గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నదని చెప్పారు. ఇందులో భాగంగా కడప జిల్లాలో 139 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించబోతున్నామన్నారు. దరఖాస్తు చేయు వ్యక్తులు సదరు మద్యం దుకాణాలకు సంబంధించిన ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు. కడప జిల్లాలో ఎక్సైజ్ స్టేషన్ ల వారీగా దుకాణాల వివరాలు కడప స్టేషన్-30, సిద్ధవటం స్టేషన్-8, ఎర్రగుంట్ల స్టేషన్-14, జమ్మలమడుగు స్టేషన్-14, ప్రొద్దుటూరు స్టేషన్-19, పులివెందుల స్టేషన్-16, ముద్దనూరు స్టేషన్-7, మైదుకూరు స్టేషన్-16, బద్వేలు స్టేషన్-15 ఉన్నాయి అని సంబంధించి జిల్లాలో మొత్తం-139 ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలన్నీ కూడా గజిట్ వచ్చిన తరువాత అన్ని వివరించడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ మరియు లాటరీ నిర్వహించు విధానంను కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ కట్టుదిట్టంగా, భద్రతా చర్యలు పాటిస్తూ, పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వక అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రవికుమార్, అసిస్టెంట్ డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ వినోద్ కుమార్ నాయక్, కడప ఎక్సైజ్ సీఐ కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జబర్దస్త్ ఆర్పీ మహిళల శరీరఅకృతులపైన అనుచ్చిత వ్యాఖ్యలు తగదు

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ

పులివెందుల, మేజర్‌న్యూస్ : మాజీ పర్యాటక మంత్రి ఆర్‌కె రోజాపైన జబర్దస్త్ ఆర్పీ చేసిన అవమానకరమైన, హానికరమైన వ్యాఖ్యలను, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సతీమణి వై.స్.భారతిరెడ్డిని వదలకుండా ప్రెస్ మీట్ పెట్టి దుర్భాషలు మాట్లాడం వలన వారి మానసిక పరిస్థితిని దెబ్బతీయడమే అవుతుందన్నారు. ఇది సమాజానికి ఏమాత్రం మంచిది కాదీని రెడ్డి సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అతను బాడీ షేమింగ్, అనుచిత వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని, మహిళల గౌరవానికి భంగం కలిగిస్తాయన్నారు. దీనికి రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు జబర్దస్త్ ఆర్పిని హెచ్చరిస్తున్నామన్నారు. ఆర్‌సిడిఎస్ తరపున మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. వెంటనే జబర్దస్త్ ఆర్ పి నుండి బేషరతుగా క్షమాపణ చేపాలన్నారు. సంబంధిత అధికారులు అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన విధానాలు అమలు చేయాలన్నారు. మాజీ మంత్రి రోజాగారి తో పాటు ఇలాంటి వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలందరికీ ఆర్‌సిడిఎస్ తరపున సంఘీభావం తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి కాలవ. రాష్ట్ర కోశాధికారి శివానాగిరెడ్డి, నేషనల్ కన్వీనర్, వలపురెడ్డి వెంగళ్రెడ్డి ఉపాధ్యక్షురాలు రమాదేవి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర - సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛతా హీ సేవా"



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల"లో "స్వచ్ఛతా హీ సేవా" లో భాగంగా 'పరిశుభ్రత' కార్యక్రమం సోమవారం 30 సెప్టెంబరు కళాశాలలో నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు కళాశాల ఆవరణలో వ్యర్థాలు, కలుపు మొక్కలు తొలగించి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ , జాతీయ సేవా పథకము అధికారులు డాక్టర్ జయమ్మ మరియు డాక్టర్ నివేదిత విద్యార్థి వాలంటీర్లతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల అభిప్రాయాల మేరకు పోలింగ్ కేంద్రాలలో స్వల్ప మార్పులు చేర్పులు

రాయచోటి, మేజర్‌న్యూస్: రాజకీయ పార్టీల అభిప్రాయాలు మరియు నిబంధనల మేరకు అన్నమయ్య జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (స్వల్ప మార్పులు మరియు చేర్పులు) చేయబోతున్నట్లుగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్నమయ్య జిల్లాలో ఓటర్ల సవరణ - 2025, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్ అన్నమయ్య జిల్లాలో ఇప్పటివరకు జరిగిన ఓటర్ల సవరణ ప్రక్రియ మరియు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా నరసింహ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నేటితో ఓటర్ల సవరణపై ఇంటింటికి వెళ్లి సర్వే చేసే ప్రక్రియ పూర్తయిందన్నారు. అన్నమయ్య జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి... రాజంపేటలో ఒక నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు, రాయచోటిలో 8 పోలింగ్ కేంద్రాల స్థానం మార్పు, తంబళ్లపల్లిలో ఒక పోలింగ్ కేంద్రం పేరు మార్పు, మదనపల్లి నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాల స్థానం మార్పు, తదితర అంశాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఈ మార్పులు మరియు చేర్పులపై ఇదివరకే ఆ నియోజకవర్గాలకు సంబంధించిన సబ్ కలెక్టర్ లేదా ఆర్డిఓ అక్కడి రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... పోలింగ్ కేంద్రాల మార్పులు మరియు చేర్పులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపమని రాజకీయ పార్టీ ప్రతినిధులను అడగగా అభ్యంతరాలు ఏమీ లేనట్లుగా వారు తెలిపారు. కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు మరియు మార్పులు కావాలి అనుకుంటే దానికి మళ్ళీ ఎన్నికల సంఘం వారు అవకాశం ఇస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మార్పులు మరియు చేర్పులపై నివేదికను కేంద్ర ఎన్నికల సంఘం వారికి త్వరలో పంపుతున్నట్లుగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మార్పులు మరియు చేర్పుల నివేదికను ఎన్నికల సంఘం వారు అంగీకరించిన తర్వాత జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల మార్పులు మరియు చేర్పులపై ప్రజలందరికీ తెలిసేలా చర్యలు చేపట్టాలని ఎలక్షన్ సెల్ అధికారులను, రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు.

# జిల్లాలో ఒకటో తారీకున 100 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలి

## పింఛన్ లబ్ధిదారులు అందుబాటులో ఉండాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లాలో అక్టోబర్ ఒకటో తారీఖున 100 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, ఒకటో తారీకు ఉదయం 6 గంటల నుంచి పంపిణీ జరగాలని, పింఛన్ లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం పి డి డిఆర్డిఏ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ లు, ఎల్డీఎం, తదితర అధికారులతో అక్టోబర్ 1 జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... సెప్టెంబర్ 30 వ తారీకు సాయంత్రం కల్లా నగదు మొత్తాన్ని బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసుకోవాలని. అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారు తప్ప మిగతా 99 శాతం పింఛన్ల పంపిణీ ఒకటో తారీకు నే జరగాలన్నారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారాన్ని టామ్ టామ్ మరియు ఇతర మాధ్యమాల ద్వారా అందించి వారు ఇంటి వద్దనే ఉండేలా చూడాలన్నారు. ఒకటో తారీకు ఉదయం 6 గంటలకు పంపిణీ మొదలు పెట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ జరిగేటప్పుడు ప్రజలందరూ గుమి కూడకుండా చూడాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రులు లేదా ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొనేటప్పుడు ఏ ఇంటిలో అయితే పింఛను పంపిణీ జరుగుతుందో ఆ ఇంటి వారు మాత్రమే పింఛను పొందేలా చూడాలని, టెంటు వేసి ప్రజలందరినీ గుమి కూడేల చేయకూడదన్నారు. పింఛన్ల పంపిణీ పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ను, మండల ప్రత్యేక అధికారులను, ఆదేశించారు.

# దాతల సహాయం మరువలేనిది



పులివెందుల మేజర్ న్యూస్: దాతల దాతృత్వం మరువలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. నరసింహారెడ్డి అన్నారు. వాటిలో భాగంగా సోమవారం పులివెందుల పట్టణం లోని ఆదిత్య బిర్లా ఫ్యాషన్ ట్రస్ట్ తరఫున సోమవారం ఆర్. తుమ్మలపల్లెలోని శ్రీ శారద ప్రాథమిక పాఠశాలలో విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి శ్రావణి చేతుల మీదుగా విద్యార్థులకు పలకలు, పెన్సిల్లు, వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాజమోహన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.